

గోల్డ్‌మెడల్ విజేత 'ఇందు'

చిత్తూరుఅర్బన్: ఎనిమిది నెలలు శిక్షణ పొంది ఎస్ఐబి విభాగంలో పోలీసు డాగ్ ఇందు గోల్డ్‌మెడల్ సాధించింది. రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత చేతుల మీదుగా బహుమతి అందుకున్న డాగ్ ఇందు, హ్యాండ్లర్ పీడీ అప్సర్‌బాష మంగళగిరి పోలీసు హెడ్‌క్వార్టర్స్ నుండి జిల్లాకు చేరుకున్నారు. రెండు నూతన జాగిలాలు ఇందు, రోసి గెల్డ్‌మెడల్ సాధించినందుకు సంతోషంగా ఉందని ఎస్‌పి వై.రిశాంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.



పోలీసు డాగ్ 'ఇందు'





గాలి భానుప్రకాష్ కారు ధ్వంసం చేయడంతో టిడిపి శ్రేణుల భారీ ర్యాలీ

టిడిపి × వైసిపి

గాలి భానుప్రకాష్ కారుపై దాడి
నగరిలో ఉద్రిక్తత, ర్యాలీ
పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి - నగరి

మంత్రి ఆర్‌కె రోజా అభివృద్ధి చేయడం చేతగాక తన కారుపై దాడికి పాల్పడిందని గాలి భానుప్రకాష్ మండిపడ్డారు. పక్కా ప్లాన్ ప్రకారమే ఈ దాడి జరిగిందని, రోజా ఇంటినుంచి తన ఇల్లు ఎంత దూరమో, తన ఇంటినుంచి ఆర్‌కెరోజా ఇంటికి అంతే దూరమన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. చేతనైతే నియోజకవర్గాన్ని మూడు నెలల్లో అభివృద్ధి చేసి చూపాలని సవాల్ విసిరారు. గాలి భానుప్రకాష్ కారుపై వైసిపి శ్రేణుల దాడి ఘటనతో నగరిలో రెండు గంటల పాటు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.

నగరి ఏరియా ఆస్పత్రి వద్ద వైసిపి మూకలు టిడిపి నియోజకవర్గ అభ్యర్థి గాలి భానుప్రకాష్ కారుపై దాడి చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైసిపి కార్యకర్తలు కారు అద్దాలను, కారును ధ్వంసం చేశారు. 'బాబుతో నేను' కార్యక్రమం, కార్యకర్తల పరామర్శ అనంతరం జనసేన- కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో జరగనున్న రైతులకు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న సమయంలో వైసిపి మూకలు దాడి చేశారు. డ్రైవర్ చాకచక్యంతో ప్రాణాపాయం తప్పింది. ముందస్తు ప్రణాళిక ప్రకారం స్పీడు బ్రేకర్ వద్ద వైసిపి మూకలు కాపుగాచి కారుపై అటాక్ చేశారని గాలి భానుప్రకాష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. రానున్న రోజుల్లో టిడిపి ఉగ్రరూపం చూస్తారని, కావాలనే తన కారుపై మంత్రి ఆర్‌కె రోజా దాడి చేయించారని మండిపడ్డారు. క్షణాల్లో సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు సంఘటనా స్థలానికి చేరుకుని ర్యాలీగా బయల్దేరి పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. టిడిపి శ్రేణులు మంత్రి రోజా ఇంటిపై దాడిచేసేందుకు యత్నించడంతో గాలి భానుప్రకాష్ వారించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నగరి పట్టణంలోకి టిడిపి శ్రేణులు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. వందలాదిగా టిడిపి శ్రేణులు దూసుకు వచ్చి పోలీసు స్టేషన్ వద్ద రోడ్డుపై కూర్చుని ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ సిగ్గులేని రోజా అభివృద్ధి చేయడం చేతగాక, తన కారుపై దాడి చేయించడం దుర్మార్గమన్నారు.

ఐసిడిఎస్ పౌష్టికాహారంలో...

పుచ్చులు..పురుగులు..!

నాణ్యతా లోపంతో 'చిక్కీలు'

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

బాలింతలు, గర్భవతులు, పిల్లల కోసం స్త్రీ శిశు సంక్షేమశాఖ అందించే పౌష్టికాహారం పుచ్చులు, పురుగులతో ఉంది. ఐసిడిఎస్ కార్యకర్తలు ఈ విషయాన్ని నెత్తినోరు కొట్టుకుని చెబుతున్నా ఇటు ప్రభుత్వం గానీ, అటు ఐసిడిఎస్ అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సర్దుకుపోవాలంటూ సర్దేస్తున్నారు. రెండు రోజుల క్రితం బంగారుపాళ్యం ప్రాజెక్టు పరిధిలో ఐసీడిఎస్ ద్వారా పంపిణీ చేసిన కర్జూరం ప్యాకెట్‌లో పాము కళేబరం దర్శనం ఇవ్వడంతో మరో మారు ఐసీడిఎస్ పౌష్టికాహారం లోపాలు చర్చనీయాంశంగా మారింది. పాము కళేబరం కాదు....కాదు....ప్లాస్టిక్ అంటూ ఐసీడిఎస్ అధికారులు కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేసినా అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పంపిణీ చేస్తున్న కోడిగుడ్లు, బియ్యం, పప్పు, నూనె, చిక్కీలు, పాల నాణ్యతపై ఐసీడిఎస్ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరముంది.

గతంలోనూ కుళ్లిన కోడిగుడ్లు, ఉబ్బిన పాల ప్యాకెట్లు, నాసిరకం పామాయిల్, పుచ్చిపోయిన కందిపప్పు సరఫరా అయ్యింది. జిల్లాలోని అనేక సెంటర్లలో కొందరు కార్యకర్తలు ఐసిడిఎస్ జిల్లా అధికార్ల దృష్టికి తీసుకుపోయారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా నాసిరకం కందిపప్పు, గుడ్లు, చిక్కీలు, రాగిపిండి సరఫరా చేస్తున్న గుత్తేదార్లపై ఎలాంటి చర్యలు



తీసుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అంగన్వాడీ యూనియన్ నాయకులు, కార్మిక సంఘాల నేతలు చెబుతున్నారు. జిల్లా స్థాయి ఐసీడిఎస్ అధికారులు కాంట్రాక్టర్ల నుండీ కమీషన్లు తీసుకొని చూసీ చూడన్నట్లు వ్యవహరిస్తున్న ఫలితంగా పౌష్టికాహారం కాస్తా పుచ్చు .... ఆహారంగా మారిందంటున్నారు.

చిత్తూరు జిల్లా పరిధిలోని 31 మండలాల్లో మెయిన్ 1,795, మినీ 625 అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి ఇందులో 2,420 మంది కార్యకర్తలు, సహాయకులు పని చేస్తున్నారు. గర్భవతులు, బాలింతలు, ఏడు నెలల నుండీ 3 సంవత్సరాలోపు పిల్లలు, 3 సంవత్సరాల నుండీ 6 సంవత్సరాల పిల్లలకు స్త్రీ శిశు సంక్షేమశాఖ ద్వారా పౌష్టికాహారం అందించాల్సి ఉంటుంది. టేక్ హోం రేషన్ పేరుతో బియ్యం, పాలు, గుడ్ల, చిక్కీలు గర్భవతులు, బాలింతలకు అందిస్తే.... అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు సెంటర్‌లోనే ప్రభుత్వ మెనూ ప్రకారం అన్నం వండి వడ్డించాలి.

నచ్చులు...పుచ్చులే....

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారంలో బియ్యం, కందిపప్పు, పామాయిల్ సివిల్ సప్లైయ్ గోడౌన్‌ల నుండీ అంగన్వాడీ కేంద్రాలకు చేరుతోంది. చిక్కీలు, జొన్నపిండి, రాగిపిండి, అటుకులు, బిల్లం, కర్జూరం స్థానికంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యతను ఐసీడిఎస్ అధికారులు ధృవీకరించిన మేరకు టెండర్‌దారులు అంగన్వాడీ కేంద్రాలను సరఫరా చేయాల్సి ఉంటుంది. పౌష్టికాహారం సరఫరా చేసే గుత్తేదార్లు (కాంట్రాక్టర్లు) ఐసీడిఎస్ అధికార్లతో కుమ్మక్కై నాసిరకం వస్తువులను సరఫరా చేస్తున్నట్లు అంగన్వాడీల యూనియన్లు ఎంతో కాలంగా చెబుతున్నాయి. నాసిరకం వస్తువులు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి. నాసిరకం వస్తువులు ఇస్తున్నారని అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటున్నాయి. ఇప్పటికైనా పౌష్టికాహారం సరఫరా నాణ్యతాలోపం లేకుండా సరఫరా చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోరుతోంది.

కలిసికట్టుగా చిత్తూరు నగరాబివృద్ధి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ప్రశాంతంగా కౌన్సిల్ సమావేశం



కలిసికట్టుగా చిత్తూరు నగరాభివృద్ధి చేయాలని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నగర మేయర్ ఎస్ అముద అధ్యక్షతన జరిగింది. ఎక్స్ అఫిషియో సభ్యుల హెూదాలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ డా. జె అరుణ, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలపై సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు.

నగరపాలక సంస్థలో టిపిఒగా పనిచేస్తున్న డి.మురళీకృష్ణను డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ మంగళగిరి వారికి సరెండర్ చేయాలని ఆమోదించారు. మదనపల్లిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు టి.అన్నును చిత్తూరుకు బదిలీ చేశారు. గాండ్లపల్లి విలేజి రీడ్స్‌పేట్ ఏరియాలోని 12,164 చదరపు అడుగుల స్థలంలో 2,400 చదరపు అడుగుల స్థలాన్ని లీజ్‌కు కేటాయించేందుకు ఆమోదించారు. నగరపాలక సంస్థకు లీగల్ అడ్వైజర్‌గా వి. లోకనాథరెడ్డిని నియమించారు. 15వ ఆర్థిక సంఘం 2022-23 ప్రతిపాదనలు మంజూరు చేసిన మొత్తం రూ. 4.51కోట్ల వార్షిక అభివద్ధి ప్రణాళికను ప్రభుత్వ ఆమోదం కోసం పంపడానికి కౌన్సిల్ ఆమోదించింది. టేబుల్ అజెండాగా నగరపాలక సంస్థలో వివిధ కేటగిరిలో 28 పోస్టులు మంజూరు చేయుట కొరకు పురపాలక సంచాలకులు, పుర పరిపాలన శాఖ గుంటూరు వారికి పంపుటకు, ఏఎస్ఎమ్, ఎమ్ఎస్ఆర్ కాంప్లెక్స్ లో అద్దె చెల్లించని వారి నుండి బకాయిలను రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా వసూలు చేయుటకు, నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న షాపులు బాడుగ ఇచ్చుటకు, బహిరంగ వేలం చేయుటకు, గంగినేని చెరువు కట్ట మీద ఉన్న టైల్స్ రోడ్డుపై ప్రజలు వాకింగ్ చేయడానికి వీలుగా సాయంత్రం 5 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు ఎటువంటి వాహనములను అనుమతించకుండా నిషేధించుటకు కౌన్సిల్ ఆమోదముద్ర వేసింది. టిడ్కో గహాల్లో మిగిలిన పనులను వీలైనంత వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని, అర్హులైన ప్రతి మహిళకూ ఇంటి స్థలం, ప్రభుత్వ ఇల్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నగరంలో కొన్నిచోట్ల దారులు ఆక్రమణలకు గురయ్యాయని, వీటిపై కోర్టులో నడుస్తున్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించేలా అధికారులకు సూచనలు ఇచ్చినట్లు చెప్పారు.

విధుల్లో అలసత్వం వద్దు

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ విస్తృత తనిఖీలు
రాత్రి 8 గంటల సమయంలోనూ విద్యార్థుల ఇళ్లకు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ / యాదమరి

ఉపాధ్యాయులు విధుల పట్ల అలసత్వం తగదని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పలు ప్రభుత్వ పాఠశాలలు, జూనియ్ కళాశాలలు, వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఉపాధ్యాయులు చేస్తున్న విద్యాబోధనపై విచారించారు.

జిల్లా కేంద్రంలోని వరదప్పనాయుడు మునిసిపల్ ఉన్నత పాఠశాల, సంతపేట లోని నేషనల్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాల, సంతపేటలోని 48 వ వార్డు సచివాలయం ను మధ్యాహ్నం వరకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చిత్తూరు రూరల్ మండలం, గుడిపాల మండలాల్లో పర్యటించారు. మొదటగా పరిశీలించిన వరదప్పనాయుడు పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థుల తరగతిని తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి నోడ్సులను స్వయంగా పరిశీలించారు. ఆ తరగతి గదిలో 37 మంది విద్యార్థులుండగా 30 మంది విద్యార్థులు సిలబస్ అయిన సోషియల్ సబ్జెక్ట్ పాఠ్యాంశాలకు నోడ్సులు రాయక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నోడ్సులు తనిఖీ చేయని సంబంధిత సబ్జెక్ట్ టీచర్, హెచ్ఎం,పాఠశాలను తనిఖీ చేయని డీవైఈవో పై మండిపడ్డారు. డీఈఓ, డీవైఈఓ, ఎంఈఓ లు తప్పనిసరిగా ప్రతి నెలా పాఠశాలలను తనిఖీ చేసి నివేదికలు పంపాలన్నారు.

నేషనల్ ప్రాథమిక పాఠశాలలో టీచర్ల సేవలు అభినందనీయం

సంతపేట లోని నేషనల్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలను ప్రిన్సిపల్ సెక్రటరీ తనిఖీ చేశారు. ఆ పాఠశాలలో నాల్గవ తరగతి లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులలో విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.అక్కడ పనిచేస్తున్న సబ్జెక్ట్ టీచర్లు బాగా పనిచేస్తున్నారని అభినందించి వారితో ఫోటో తీసుకున్నారు. అదే పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో మధ్యాహ్నభోజనంను రుచి చూసి పరిశీలించారు. నాడు నేడు పనులను పరిశీలించారు. ఆర్ఓ, వాటర్ ప్లాంట్ మరమ్మత్తుకు గురవ్వడంతో మరమ్మతు చేయించని ఏపీఈడబ్ల్యూఐఈసీ శాఖ ఈఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడుకు ప్రాధాన్యతనిచ్చి కోట్లు వెచ్చించి అభివద్ధి చేస్తుంటే అలసత్వం ప్రదర్శిస్తారా అంటూ మండిపడ్డారు. సంతపేట 44 వ వార్డు సచివాలయం ను సందర్శించి జీఈఆర్ అమలు పై ఆరా తీశారు. బడిబయట పిల్లల సర్వే ప్రక్రియ ను ఏలా చేస్తున్నారన్న అంశంపై సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల పనితీరును పరిశీలించారు. చిత్తూరు రూరల్ మండలం మాపాక్షి హైస్కూల్ లో ఆరవ తరగతి ని పరిశీలించారు. ఆ పాఠశాల పరిశీలనలో కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ప్రిన్సిపల్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరవ తరగతి లో చదువుతున్న విద్యార్థులు సైన్సు నోడ్సులను తెలుగులో రాస్తుండడంతో సంబంధిత టీచర్, హెచ్ఎం పై మండిపడ్డారు.రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంట డి ఈ ఓ విజయేంద్ర రావ్, డివై ఈఓ చంద్ర శేఖర్, చిత్తూరు మునిసిపల్ కమిషనర్ అరుణ, ఎం ఈ ఓ లు, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

గైడ్స్ చూసి నోట్స్ ఇచ్చే ఉపాధ్యాయుల వివరాలు పంపండి

విద్యార్థులకు పాఠ్యాంశాలు నెలవారీగా చార్ట్ ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు..శుక్రవారం యాదమరి మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిధిలోని పేద విద్యార్థుల ఇంటికి వెళ్లి పాఠశాలలో ఉపాధ్యాయులు



విద్యార్థులకు నిర్ణీత సమయంలో బోధిస్తున్నారా లేదా అని విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక పుస్తకాలను పరిశీలించారు. 'మీకు ఉపాధ్యాయులు గైడ్స్ ద్వారా పాఠశాల బోధిస్తున్నారా?' అని అడిగి తెలుసుకున్నారు. గైడ్స్ ద్వారా ఉపాధ్యాయులు ఎవరైతే నోట్స్ ఇస్తున్నారో వారి వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి నోడ్సులను స్వయంగా పరిశీలించారు. నోడ్సులు తనిఖీ చేస్తున్నారా? అని యదమరి ఉన్నత పాఠశాల హెచ్ఎం ను అడిగారు.

రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంట డి ఈ ఓ విజయేంద్ర రావ్, డివై ఈఓ చంద్ర శేఖర్, ఎంఈఓ రుక్మిణి, ప్రసాద్, మోహన్, యాదమరి పాఠశాల హెచ్ఎం రాజారావు, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకాచారి పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయం ప్రారంభం

గ్రూప్-4 నియామక పత్రాలు అందజేత
విఆర్‌ఒ అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - చిత్తూరు / పుంగనూరు

ఉద్యోగులు మంచి వాతావరణంలో పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసోందని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. శుక్రవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో రూ.2.25 కోట్లతో నిర్మించిన ఆర్డీవో కార్యాలయాన్ని నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. విఆర్ఓ రెవెన్యూ అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వానికి కళ్లలాంటివారని, ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. సాధారణ ప్రజలకు ఎక్కువగా రెవెన్యూ కార్యాలయంలో పని ఉంటుందని, ఈ పనులు చూసుకునేందుకు ప్రశాంతమైన వాతావరణం ఉండాలని ఈ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ ఎపిపిఎస్‌సి గ్రూప్ 4 ద్వారా నియామక పత్రాలు అందుకున్నవారు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. 66 మందికి నియామక పత్రాలను మంత్రుల చేతుల మీదుగా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, రాష్ట్ర ఎపిఎస్ఆర్‌టిసి వైస్‌చైర్మన్ విజయానందరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, ఆర్‌డిఒ రేణుక పాల్గొన్నారు.

మహిళలకు 30 లక్షల ఇంటి పట్టాలు : పెద్దిరెడ్డి

దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేద మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలను మంజూరు చేసి గహ నిర్మాణాలు చేపడుతున్నారని రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరు అర్బన్ గుడూరుపల్లి లేఅవుట్ -2 లో 149 గహాలకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి చేతుల మీదుగా నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా సామూహిక గహప్రవేశాలు పండుగ వాతావరణం లో నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి గూడూరు పల్లిలో పైలాన్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, పలమనేరు శాసనసభ్యులు వెంకటే గౌడ్, పాల్గొన్నారు. జిల్లాలో 73,584 ఇల్లు మంజూరు కాగా 43,252 ఇల్లు పూర్తి కావడం జరిగిందని, మిగిలినవి వివిధ దశలలో నిర్మాణాలు జరుగుతున్నాయని, గహ నిర్మాణ పురోగతిలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇందుకు ప్రధాన కారణమైన జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పుంగనూరు నియోజకవర్గానికి 15,778 గహాలు మంజూరు కాగా రూ.195.61 కోట్లు ఖర్చుతో 14,098 గహాలు బేస్మెంట్ లెవెల్ నుండి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో చిత్తూరు, పుంగనూరు పట్టణ పరిధిలో టిడ్కో ద్వారా 300 ఎస్ ఎఫ్ టి ల గల 3,792 గహాలు, 365 ఎస్ ఎఫ్ టి గల 240 గహాలు, 430 ఎస్. ఎఫ్ టి గల గహాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలో నేడు 1,536 గహాల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పన లో భాగంగా విద్యుత్ సరఫరా, తాగు నీటి సరఫరా, డ్రైనేజి ఏర్పాటు, రోడ్డు ల నిర్మాణం కల్పించి కొత్త ఊళ్ళను నిర్మిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి పద్మనాభం, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, టిడ్కో ఈ ఈ వెంకటముని, రాష్ట్ర జానపద కళల అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పికెఎం వుడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, డిఆర్డిఏ, డ్వామా పిడి లు తులసి, గంగా భవానీ, ఎపి ఎస్పిడిసిఎల్ ఎస్ఈ కష్ణా రెడ్డి, పలమనేరు ఆర్డిఓ శివయ్య, మునిసిపల్ చైర్మన్ ఆలీమ్ భాషా పాల్గొన్నారు.





చిత్తూరులో ఆర్డీఓ కార్యాలయం, పుంగనూరులో జగనన్న ఇళ్ల ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి, డిప్యూటీ సిఎం నారాయణస్వామి

హోటల్ రివ్యూలతో నయా దందా

చిత్తూరుఅర్బన్: ప్రముఖ హోటళ్ల గురించి రేటింగ్ ఇచ్చి ఫీడ్ బ్యాక్ రాస్తే డబ్బులు ఇస్తామని వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్‌ల ద్వారా వచ్చే మెసేజ్ లను నమ్మొద్దని ఎస్‌పి రిషాంత్‌రెడ్డి హెచ్చరించారు. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులలో యాడ్ అవ్వొద్దని, ఒకవేళ యాడ్ అయితే వెంటనే ఎగ్జిట్ అయి బ్లాక్ చేయాలని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇటీవల విశాఖపట్నంలో సైబర్ నేరగాళ్లు చేసిన మోసాన్ని వివరించారు. టాస్కుల ఎంట్రీ ఫీజు, జిఎస్టి, ప్రాసెసింగ్ ఫీజు వంటి పలు రకాల పేర్లతో మన దగ్గర నుండి మనకు రావాల్సిన డబ్బులు కంటే కొన్ని రెట్లు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తారని, ఒకవేళ మనం డబ్బులు కట్టకుండా ఉన్నా.. వారు ఇచ్చిన టాస్కులు చేయకుండా ఉన్నా 'నువ్వు ఉన్న టెలిగ్రామ్ గ్రూపులోని మిగతావారు నీకు కాల్ చేసి నువ్వు టాస్క్ కంప్లీట్ చేస్తేనే మాకు అందరికీ కూడా డబ్బులు వస్తాయని చేయకపోతే మా



సమస్యలకు నువ్వే కారణం అవుతావు' అంటూ బెదిరించి, మానసికంగా వేధిస్తారని తెలిపారు. ఇలా ఒక్కసారి నమ్మి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నట్లయితే మానసికంగా, ఆర్థికంగా నిరంతరం వేధింపులకు గురి చేస్తూ బ్లాక్మెయిల్ చేస్తారు. కావున దయచేసి ఎవరూ ఇటువంటి వాటిని నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్‌నేరానికి గురైతే 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించండి

చిత్తూరుఅర్బన్: స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో విఆర్ఓ అసోషియేషన్ భవనానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రెవెన్యూ సహాయకులు సంఘం జిల్లా అధ్యక్షులు కోదండన్ విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని వినతి చేశారు. ఈ సందర్భంగా కోదండన్ మాట్లాడుతూ అనేక సంత్సరాలుగా విఆర్‌ఏల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. కనీస వేతనం రూ. 18 వేలు అమలు కాలేదని, అలాగే నామినీలకు పోస్టులు ఇవ్వలేదన్నారు. కనీస వేతనాలు అమలు చేసి విఆర్‌ఏలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఫ్రైడే డ్రైడే తనిఖీలు

చిత్తూరు అర్బన్ : నీటి నిల్వలే దోమలకు నిలయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని శుక్రవారం జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నీటి నిల్వలు ఉంటే దోమలు గుడ్లు పెట్టి దోమలు వృద్ధి చెందుతాయని, డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా జ్వరాలు వస్తాయని హెచ్చరించారు. దోమతెరలు వాడాలని, వేపాకు పొగ వేసుకోవడం, కిటికీలకు మెష్ వల్ల దోమలు ఇంటి లోనికి రాకుండా చూడొచ్చన్నారు. రక్తహీనత ఉన్న గర్భిణీలు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ఉచితంగా వినియోగించుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను చంటిబిడ్డలకు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారులు పీరుసాహెబ్, లలిత్, నారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలి



ప్రజాశక్తి-కుప్పం: చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కుప్పం టిడిపి కార్యాలయం నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజకీయ కక్షలతో అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా జైలులో తగిన సౌకర్యాలు కల్పించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్యక్రమంలో నాయకులు మునిరత్నం, వెంకటేష్, కన్నన్, సాంబశివం, ముఖేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: చంద్రబాబుకు జైలులో అనారోగ్య పరిస్థి తులు తలెత్తితే బాధ్యత ప్రభుత్వం వహించాల్సిందేనని టిడిపి నేత మోహన్‌మురళి అన్నారు. శుక్రవారం మండలంలోని కురివికుప్పంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాను అందజేశారు. చంద్రబాబును అక్రమంగా నిర్బంధించారని ఆవేధన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాదమునిరెడ్డి, బాలమునిరెడ్డి, శంకర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన గౌడ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. చంద్రబాబు ఆరోగ్యం కుదుటపడాలని సత్యమ్మకు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో నాయకులు జయప్రకాష్‌నాయుడు, హేమచంద్రనాయుడు, లోకనాథం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో చంద్రబాబును విడుదల చేయాలని టిడిపి నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నేతలు వెంకటేష్, శ్రీధర్‌యాదవ్, దేవసుందరం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: టిడిపి మండల కన్వీనర్ జయ శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం పుల్లూరు క్రాస్‌లో ధర్నా చేపట్టారు. చంద్రబాబు ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్‌రెడ్డి, హేమాద్రియాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల కేంద్రంలోని నల్లగంగమ్మ ఆలయంలో చంద్రబాబు ఆరోగ్యం కుదుటపడాలని టిడిపి శ్రేణులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌రెడ్డి, రామకష్టప్ప, బిఎస్ సలాం, అలివేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వి.కోట: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని పాముగానిపల్లి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం రవీంద్రనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురువారం శ్రీకాళహస్తిలో జరిగిన అండర్ 17 క్రీడా పోటీలలో విద్యార్థులు దినేష్ రెడ్డి, కీర్తన ఉత్తమ ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ఇరువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా త్వరలో కాడినాడలో జరిగే పోటీలలో పాల్గొంటారని వివరించారు.

బంగారుపాళ్యం: బాల్ బ్యాట్మెంటన్ జిల్లా జట్టుకు బాలబాలికలు ఎంపికైనట్లు హెచ్ఎం పార్థసారథి తెలిపారు. మండలంలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వివరించారు. విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పిడి నాగయ్య, ఉపాధ్యాయులు రమేష్, లలిత పాల్గొన్నారు.

డెంగ్యూ లక్షణాలతో మహిళ మృతి



ప్రజాశక్తి -కార్వేటినగరం: డెంగ్యూ లక్షణాలతో మండల పరిధిలోని ఈదువారిపల్లికి చెందిన మహిళ ఉష (37) శుక్రవారం మృతి చెందింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న ఉషకు డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు కుటుంబీకులు, స్థానికులు తెలిపారు. ఎంతకీ నయం కాకపోవడంతో చెన్నై ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోమృతి చెందినట్లు తెలిపారు.

ఉష కుటుంబానికి డిప్యూటీ సిఎం పరామర్శ

ఉష మృతి చెందిన సమాచారం తెలుసుకున్న డిప్యూటి సిఎం నారాయణస్వామి శుక్రవారం ఈదువారిపల్లికి వచ్చారు. ఉష మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



కార్యక్రమంలో ఎంపిపి లతబాలాజి

ప్రజాశక్తి-కార్వేటినగరం: పేదల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ఉద్దేశం అని ఎంపిపి లతబాలాజి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంఎం.విలాసం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పవన్, ఎంపీటీసీ దేశమ్మ, నాయకులు చందురాజు బాలాజీ, ధనంజయవర్మ, అధికారులు పాల్గొన్నారు.

యదమరి: మండలంలోని కెనటంపల్లి సర్పంచ్ దేనియ ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజ్, సిహెచ్ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రామాన్ని ఎంపిపి అమరావతి పర్యవేక్షించారు. డాక్టర్ రోహిత్ చంగల్ రాయులు, సర్పంచ్ మనోహరి, ఎంపీటీసీ శ్యామల అధికారులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని పెద్దవెలగటూరు సచివాల పరిధిలో సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బాగారడ్డి, తమ్మిరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు హాజరైనారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని తిమ్మేపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎంపిపి రెడ్డప్ప పాల్గొని పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలకష్ణప్ప గౌడ్, జడ్పిటిసి కేశవులు, ఎంపీటీసీ నాగరాజు, ఎంపీడీవో రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌బికేలను రైతులు సద్వినియోగం చేసుకోండి



పంట పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి మురళికృష్ణ

ప్రజాశక్తి-గుడుపల్లి: రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళికృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిద ఆర్‌బికేలు, వ్యవసాయ పొలాలను ఆయన సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. యాజమాన్య పద్ధతులు, ఈ-పంట నమోదు తప్పని సరిగా రైతులకు చేయించాలని వ్యవసాయశాఖ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అధికారులు అన్నపూర్ణదేవి, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం జగన్‌కు అభివృద్ధి చేతకాదు



ప్రజాశక్తి-పెద్దపంజాణి: సిఎం జగన్‌కు అభివృద్ధి చేతకాదని, అబద్ధాలు చెప్పడం మాత్రమే తెలుసని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని వివిద గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం ద్వారా ప్రజలతో మమేకమైయ్యారు. అభివృద్ధి చేతగాని సిఎం జగన్ పదవినుంచి దిగిపోవాలన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అదోగతిపాలు చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్లలో చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. ప్రజలు విజ్ఞనతతో ఆలోచన చేసి టిడిపిని గెలిపించాలన్నారు.

వైసీపీలో భారీ చేరికలు



ప్రజాశక్తి- ఏర్పేడు : ఏర్పేడు మండలంలోని బండారుపల్లి గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఏర్పేడు మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు వెంకట రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రోత్సాహంతో ఏర్పేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40కి పైగా కుటుంబాలు కాంగ్రెస్‌కి రాజీనామా చేసి వైసిపిలో మూకుమ్మడిగా చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దుతున్న ఘనత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఏర్పేడు మండలంలోని బండారుపల్లి గ్రామంలో జరిగిన సిపాయి గ్రామదర్శన లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి ముఖ్యమంత్రిని ఒప్పించి ఇతర జిల్లాలకు రావాల్సిన పదుల సంఖ్యలలో ప్రాజెక్టులను శ్రీకాళహస్తి నియోజకవర్గానికి తెప్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సంకల్పంతో 20,000 మందికి ఉపాధి కల్పించే అల్యూమినియం ఫ్యాక్టరీ, అపాచీ ఫ్యాక్టరీ, చైనా కంపెనీలు, అమెరికన్ కంపెనీలు, బ్రిటన్ కంపెనీలు, తెప్పిస్తున్నానన్నారు. అలాంటి వ్యక్తిని నియోజకవర్గ ప్రజలు గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి పాల్గొన్నారు. మండల ఇన్చార్జ్ గున్నేరు కిషోర్ రెడ్డి, అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్ , వైస్ ఎంపీపీ తిరుపతి జనార్దన్ రెడ్డి , బండారుపల్లి సర్పంచ్ జీవిత , పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సీజన్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం కమిషనర్ కేఎల్ఎం ఎన్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని దాసరిగుంట, రాచపాలెం, సత్యనారాయణ కాలనీ, లక్ష్మీనగర్, సచివాలయల పరిధిలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వై బాల నరసింహ, వార్డు సచివాలయ శానిటేషన్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీలు పట్టణ ప్రజల ప్రజారోగ్యం దృష్ట్యా సీజనల్ వ్యాధుల నిర్మూలన నిమిత్తం, దోమల బెడద నివారణకు క్రిమి సంహారక మందులను పిచికారి చేశారు. పట్టణ ప్రజలు తమ ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తపడి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుని ఆరోగ్యాన్నికాపాడుకోవాలన్నారు.

వ్యక్తిగత జీవితంపై విమర్శలు సిగ్గుచేటు: జనసేన

ప్రజాశక్తి -గూడూరు రూరల్: సీఎం జగన్ మోహన్ రెడ్డి సభ్యత సంస్కారాలు మరిచి మహిళలను కించపరుస్తూ పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ అన్నారు. గూడూరు జనసేన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనాలో జగన్ సీఎం హోదాలో దాచుకోవడం, దోచుకోవడం, దాడులు చేయడం తప్ప అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. పవన్ కళ్యాణ్ చట్ట బద్ధంగా చేసుకున్న పెళ్లిళ్ల వల్ల రాష్ట్రానికి ఇలాంటి నష్టం లేదన్నారు. దీనిపై విమర్శలు తగవన్నారు. అనంతరం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్, కుందర్తి నాగార్జున, ఐటీ విభాగం అధ్యక్షులు చిలకపాటి స్వరూప్ లు మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలు మానకుంటే వైఎస్ వంశ వృక్షం చరిత్రను పోస్టర్ల రూపంలో రాష్ట్ర ప్రజలకు తెలుపుతామన్నారు. ఈ సమావేశం లో ఆ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు యనమల విజయ్, ప్రధాన కార్యదర్శి బట్టికాల వంశీ కృష్ణ, సాయి, మోహన్ పాల్గొన్నారు.

మాతా పరమేశ్వరి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి -నాయుడుపేట: నాయుడుపేట అగ్రహారపేటలోని మాతా పరమేశ్వరీ ఆలయ హుండీ లెక్కింపు గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. పదివేల రూపాయలు ఆదాయం వచ్చిందని వివరించారు. ఈ నెల 13వ తేదీ గ్రామస్థులందరూ కలిసి జాతర ఖర్చుల వివరాలు చూసి రూ13,51,099 గ్రామంలో, దాతల నుండి రాగా, రూ.12,35,100 జాతర ఖర్చులుగా తేల్చారు. మిగిలిన రూ.1,16,000 డబ్బును హుండీ ఆదాయం 10వేలు కలిపి కౌన్సిలర్ దారా రవి, ఎస్‌సి సెల్ టౌన్ అధ్యక్షులు కటకం జయరామయ్య సమక్షంలో లక్షా 26వేల రూపాయలను గ్రామ పెద్ద మొండెం రత్నయ్య, పెద గొల్ల అత్తికాయల నటరాజుకు అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్ పాలేటి చంద్రయ్య, హోంగార్డు వీరరాఘవులు, మొండెం బాబు, మంగలపూరి శీనయ్య, చెంగయ్య, కటకం శివ, మొండెం చిన్ని కృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య స్కూల్లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని బైరాగి పట్టడలో గల శ్రీ చైతన్య స్కూల్ ఐపీఎల్ బ్రాంచ్ లో శుక్రవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు వివిధ దేవి అమ్మవారి వేషధారణలో అలరించారు. కుల మత భేదం లేకుండా పిల్లల్లో అన్ని రకాల పండుగల ప్రాముఖ్యతను తెలపడానికి ప్రిన్సిపల్ అన్నపూర్ణ తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా యార్లపల్లి గోపి




ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులుగా యార్లపల్లి గోపి నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఢిల్లీలోని ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే ఆదేశాలను అనుసరించి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా యార్లపల్లి గోపిని నియమించారు. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి మాట్లాడుతూ తాను 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశాను మొదటగా1993 ఎన్ఎస్‌యుఐ యువజన కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా, కోపరేటివ్ బ్యాంక్ నెంబర్, పిసిసి కార్యదర్శిగా పని చేశానని, దీన్ని గుర్తించిన ఏఐసీసీ తనను తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా నియమించింది. ఈ పదవి నాకు రావడానికి కృషిచేసిన కేంద్ర మాజీ మంత్రి, తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ చింతా మోహన్ కి, పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తాను కాంగ్రెస్ అభివృద్ధికి తన వంతు కృషి చేసి 2024 లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని తెలిపారు.

చంద్రబాబును కాపాడుకోవాలి:సుగుణమ్మ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అధికార పార్టీ కుట్ర రాజకీయాల నుండి చంద్రబాబు నాయుడును కాపాడుకోవాల్సిన బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై ఉందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా, దేశ రాజకీయాలలో మేధావిగా గుర్తించిన నారా చంద్రబాబు నాయుడును అధికార పార్టీ కుట్రపూరితంగా కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులపై మునుపెన్నడూ లేని విధంగా వైసిపి కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళు చంద్రబాబు కోసం పరితపిస్తున్నారన్నారు. చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆస్తిగా సుగుణమ్మ అభివర్ణించారు. ఈ సమావేశంలో మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్, కార్పొరేటర్ మునికృష్ణ, ఊట్ల సురేంద్ర నాయుడు, మునిశేఖర్ రాయల్, కరాటే చంద్ర, మహేష్ పాల్గొన్నారు.

అపుస్మా నాయకులకు ఘన సన్మానం



ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రతిష్టాత్మక ఎడ్యుకేషనల్ వరల్డ్ గ్రాండ్ జ్యూరీ అవార్డు 2023కు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (అపుస్మా)నేతలు రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ నగరిమడుగు విశ్వనాథ రెడ్డి, తిరుపతి నగర అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, నగర ఉపాధ్య క్షులు శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రాజులను స్థానిక తిరుపతి వరదరాజనగర్లోని విశ్వం టాలెంట్ స్కూలులో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంకల్ప సేవా సమితి అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నారపరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ ప్రైమరి సెకండరి విద్యను అందించడంతో బాటు 25 ఏళ్లుగా అపుస్మా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోసించదగ్గ విషయమన్నారు. కరోనా సహాయ నిధికి 50 లక్షలు ముఖ్యమంత్రికి అందించడం గర్వకారణమని, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో బాటు రక్త దాన శిబిరాలు నిర్వహించడం గుర్తించి జ్యూరీ అవార్డు ఇవ్వడం సంతోసించ దగ్గ విషయమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆధార్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ, సంకల్ప సేవా సమితి నాయకులు కేవీ రత్నం, సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి గండికోట సుబ్రహ్మణ్యం, నగర కార్యదర్శి సురేష్‌లి పాల్గొన్నారు.

రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, శ్రీ శంకరాచార్య సంస్కృత విశ్వవిద్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు రాష్ట్రీయ వాక్యార్థ సభ నిర్వహించారు. సాహిత్యం, వ్యాకరణం న్యాయం, వేదాంత శాస్త్రాలలో "వాక్యార్థ సభలు" నిర్వహించారు. వాక్యార్థ సభలో అధ్యాపకులు, విద్యార్థులు 25 మంది పాల్గొని వివిధ శాస్త్రాలలో వాక్యార్థాన్ని విద్యార్థులకు తెలిపారు. రెండవ రోజు "సమాపన సమరోహం" నిర్వహించారు. సభకు అధ్యక్షులుగా రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ కులపతులు ఆచార్య గుల్లపల్లి రామకృష్ణ మూర్తి, ముఖ్య అతిథులుగా శంకరాచార్య విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ కళానాయర్, సారస్వత అతిథులుగా రాష్ట్రపతి సన్మానితులు రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ నివృత్త ఆచార్యులు కొంపెల్ల రామసూరయ్య నారాయణ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డైరెక్టర్ కళానాయర్ మాట్లాడుతూ "భారతదేశంలోనే పూర్తిగా సంస్కర్త వాతావరణ ఉండే విశ్వవిద్యాలయం తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయం అని, ప్రాచీన సంప్రదాయం ప్రకారం శాస్త్రాల చర్చ ఈ రెండు విశ్వవిద్యాలయాల మధ్య ప్రతి సంవత్సరం జరగాలని' కోరారు. సభాధ్యక్షులు ఉపకులపతి జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ "విద్యార్థులందరూ కనీసం ఏదో ఒక శాస్త్రాన్నైనా లేక కావ్యంనైనా పూర్తిగా చదివితేనే ఇతర శాస్త్రాల జ్ఞానం కలుగుతుందని తెలిపారు. ఈ సభకు సంచాలకులుగా విశిష్టాద్వైత విభాగ అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి రాఘవన్ వ్యవహరించారు. ఈ సమావేశంలో ద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు, ఆచార్య నారాయణ పూజార్, అద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ఆచార్య సతీష్, డాక్టర్ షిండే, డాక్టర్ సోమనాథ్ దాస్, డాక్టర్ పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు



వివిధ వేషధారణలో విద్యార్థులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: స్థానిక లక్ష్మీనరసింహ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. విజయ దశమి ప్రాముఖ్యత గురించి కరస్పాండెంట్ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ధరించిన 9మహాశక్తుల అవతారాలు పలువురని ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరస్పాండెంట్ దిలీప్‌కుమార్, డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, వెంకటేశ్వర్లు, రమణ, పురుషోత్తం, హెచ్ఎం మహేశ్వరరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగిరి: స్థానిక నారాయణ పాఠశాలలో ముందస్తు దశర వేడుకలు జరిగాయి. ఎజిఎం కిషోర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ప్రిన్సిపల్ కార్తీక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా భాస్కర్



ప్రజాశక్తి - వెదురుకుప్పం: చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వెదురుకుప్పం మండలం బలిజ మొండి వెంగనపల్లెకు చెందిన పోటుగారి భాస్కర్ నియమితులైయ్యారు. ఈ మేరకు శుక్ర వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ అధిష్టానం అధ్యక్షులుగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

కిరణ్ స్థాయిని మరిచి

మాట్లాడడం మంచిది కాదు: వైసిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నోటికొచ్చినట్టు మాట్లాడడం జనసేన నాయకులు కిరణ్ రాయల్ కు మంచిది కాదని, మరొకసారి ఇలా వ్యవహరిస్తే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని వైసిపి తిరుపతి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆరే అజయ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి కిరణ్ రాయలకు లేదని, సినిమా వ్యామోహంతో పవన్ కళ్యాణ్ అండగా ఉన్నాడని అహంతో కిరణ్ రాయల్ తన స్థాయిని మరచి సీఎంను దూషించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తిరుమల రెడ్డికి భూమన ఆశీర్వాదం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: వైయస్సార్ టియుసి జిల్లా నాయకులు తిరుమలరెడ్డిని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పద్మావతి పురం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఆశీర్వదించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, వైయస్సార్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డిలను వేరువేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

విఓఏలకు శిక్షణ

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని స్థానిక వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రత్నయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఈపిఆర్పి లపై విఓఏ లకు గురువారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన విపిఆర్పి కార్యక్రమానికి వైయస్సార్ క్రాంతి పథకం ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం హాజరైన విఓఏ లతో అధికారులు మాట్లాడుతూ విలేజ్ పావర్టీ రిడక్షన్ ప్లాన్ (స్వయం సహాయక బృందం)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. నిరుపేదలైన ప్రతి కుటుంబానికీ ఆర్థిక పరిస్థితుల్లో మెరుగు పడటానికి వారి ఐడి కార్డు, ఆధార్ కార్డు, జాబ్ కార్డు తదితర పలు రికార్డులను సేకరించి వారికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ, సహకారాలను ప్రణాళిక బద్ధంగా ఉంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా వివిధ రికార్డుల్లో వారి వారి లావాదేవీలను పొందపర్చాలని సూచనలు, సలహాలను అందించారు.

ఈ కార్యక్రమంలో సీసీలు ప్రసాద్, భాస్కర్, కృష్ణమ్మ, శంకరయ్య, కృష్ణయ్య, ఈవోఏలు పాల్గొన్నారు.

15 నుంచి లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు



ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: వేపంజేరిలో వెలసిన లక్ష్మీ నారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి 24 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. 15న అంకురార్పణ, 16న తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహణం, శేషవాహనం, 17న హంస వాహనం, 18న సింహ వాహనం, 19న సూర్య, చంద్రప్రభ వాహనాలు, 20న గజ వాహనం, 21న మోహిని అవతార ఉత్సవం, గరుడసేవ, 22న హనుమంత వాహనం, 23న రథోత్సవం, అశ్వవాహన సేవలు, 24న చక్రస్నానం, ద్వాదశ ఆరాధన, ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగిస్తాయని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. అడ్వకేట్ కె.ఎస్.వాసు, ఆలయ మేనేజర్ వెంకటేశులురెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

పచ్చదనాన్ని పెంపొందించాలి



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మేరీ మట్టి-మేరీ దేశ్ కార్యక్రమంతో అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి కళాశాల నుండి చవటగుంట అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేసి, మానవహారం చేపట్టారు. అనంతరం కళాశాలలో రసాయన శాస్త్రంలో నోబెల్ పురస్కార విజేతల అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్.ఎస్.ఎస్ మంగళగౌరి పాల్గొన్నారు.

పాలవెల్లువతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి-కార్వేటినగరం: పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాలవెల్లువ కార్యక్రమంతో అదనపు ఆదాయం చేకూరుతుందని ఎంపిపి లతబాలాజీ అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో వలంటీర్లు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వలంటీర్లు ప్రతి కుటుంబాన్ని సర్వే చేసి పాలే ఆధారంగా పాలవెల్లువ లబ్దిదారులను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ధనంజయవర్మ, ఎంపీడీవో మోహన మురళి, ఏపీఎం విజయకుమార్, పశు వైద్యాధికారి హేమాద్రి పాల్గొన్నారు.

డిపాజిటర్లకు బ్యాంక్ ఆఫర్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: డిసిసిబి బ్యాంకులో డిపాజిట్ దారులకు అధిక వడ్డీ పథకం అమలులో ఉన్నట్లు మేనేజరు సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలను తెలియజేశారు. అత్యధికంగా 8శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్స్ డిపాజిట్ చేస్తే 8.50 శాతం చెల్లిస్తామన్నారు. ధరణి డిపాజిట్ పథకం ద్వారా ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు. కనిష్టంగా రూ.1000 ఆపై బడి స్వీకరిస్తామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ హేమచంద్రుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్ తీగల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని, మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-కుప్పం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్రథమ సంవత్సర విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ వివిధ రకాల సంగీత, సాహిత్య, నత్య కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జింక లక్ష్మీనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణమూర్తి, గణేష్ పాల్గొన్నారు.

మెళకువలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-శాంతిపురం: వ్యవసాయంలో మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు ఎవో అప్పోజి సూచించారు. శుక్రవారం మండలంలోని మొరసనపల్లిలో ఆయన పంటలను పరిశీలించారు. పంట దిగుబడులు, తెగులకు సంబంధించిన పరిష్కార మార్గాలను తెలియజేశారు.

టిడిపి కార్యకర్త మృతికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని కొల్లుపల్లికి చెందిన టిడిపి కార్యకర్త సుబ్బప్ప శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు నివాళులు అర్పించి సుబ్బప్ప కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఆనందరెడ్డి, నరసింహులు, చలపతి ఉన్నారు.

టీచర్‌కు సన్మానం



ప్రజాశక్తి - సోమల: బదిలీ అయిన ఉపాధ్యాయురాలిని పాఠశాల సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మా నించారు. మండలంలోని గంగిరెడ్డపల్లి పాఠశా లలో పని చేస్తున్న టీచర్ శ్రీలక్ష్మికి కలికిరి బదిలీ ఉత్తర్వులు అందాయి. దీంతో బదిలీపై వెళుతున్న టీచర్‌ను దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో సోమల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కూలిన పాఠశాల ప్రహరీ గోడ



కూలిన పాఠశాల ప్రహరీ గోడ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. ఇటీవల కురిసిన వర్షానికి గోడ కుంగిపోయింది. దీంతో పాఠశాల ప్రహరీ కూలిపోయింది. సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అధికారులు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బ్యాంకు సేవలను

సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-సోమల: సప్తగిరి గ్రామీణ బ్యాంకు సేవ లను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు రీజనల్ మేనేజరు ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆవులపల్లి గ్రామంలో ఆర్థిక అక్ష రాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఆర్థిక లావాదేవీలు, పొదుపులు, డిజిటల్ బ్యాంకింగ్ సేవల గురించి పూర్తిగా తెలు సుకోవాలని వివరించారు. జీవిత బీమా, ప్రధాన మంత్రి జీవనజ్యోతి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ విధానం గురించి సూచించారు. అనం తరం నాబార్డ్ సంస్థ ఏర్పాటు చేసిన కళాజాత బృందం బ్యాంకు సేవల గురించి కళాప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సి మధు, బ్యాంకు మేనేజర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.